# 13. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం (1900 - 1950)

1. 20వ శతాబ్దాన్ని "తీవ్రసంచలనాలయుగం"గా పేర్కొన్నది ----------------. **(ఎరిక్‌హాబ్స్‌బామ్)**
2. పారిశ్రామిక విప్లవం సంభవించినదేశం ----------------. **(ఇంగ్లాండు)**
3. తీవ్ర ఆర్థిక మాంద్యం (గ్రేట్ డిప్రెషన్) సంభవించిన సంవత్సరం----------------. **(1929-30)**
4. మొదటి ప్రపంచయుద్ధ కాలం ----------------. **(1914-1918)**
5. బంగ్లాదేశ్ విషయంలో భారత్-పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం --------- సంవత్సరంలో జరిగింది. **(1971)**
6. అక్షరాజ్యాలు (లేదా) కేంద్రరాజ్యాల కూటమి ------------- దేశ నాయకత్వంలో ఏర్పడింది. **(జర్మనీ)**
7. రష్యావిప్లవం --------------- సంవత్సరంలో జరిగినది. **(1917)**
8. మొదటి ప్రపంచయుద్ధం తరువాత మిత్రరాజ్యాలకు, జర్మనీకి మధ్యజరిగిన సంధి --------. **(వర్సయిల్స్‌సంధి)**
9. మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ------------. **(నానాజాతిసమితి (1919))**
10. రెండవప్రపంచ యుద్ధ కాలం ----------------. **(1939-1945)**
11. 2వ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ----------------. **(ఐక్యరాజ్యసమితి)**
12. ఐక్యరాజ్యసమితి (U N O) ఏర్పడిన తేది ----------------. **(24-10-1945)**
13. మొదటి ప్రపంచయుద్ధానికి తక్షణకారణం ----------------. **(ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్ హత్య)**
14. రెండవ ప్రపంచయుద్ధానికి తక్షణ కారణం -------. **(1939 సెప్టెంబరు 1న హిట్లర్ పోలెండుపై దాడిచేయడం)**
15. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత జరిగిన శాంతి సమావేశం --------. **(వర్సయిల్స్ శాంతి సమావేశం(1919))**
16. నానాజాతి సమితి ఏర్పాటులో చురుకైన పాత్ర పోషించినది ----------------. **(ఉడ్రోవిల్సన్)**
17. నాజీయిజం-నాజీపార్టీ స్థాపకుడు----------------. **(హిట్లర్ (జర్మనీ))**
18. ఫాసిజం/ఫాసిస్ట్ పార్టీ స్థాపకుడు ----------------. **(ముస్సోలినీ (ఇటలీ))**
19. 1917లో రష్యాలో విప్లవం తరువాత ---------------- ప్రభుత్వం ఏర్పడింది. **(కమ్యూనిస్ట్‌ప్రభుత్వం)**
20. రష్యా USSR గా అవతరించిన సంవత్సరం ----------------. **(1924)**
21. బ్రిటీష్ మహిళలకు ఓటుహక్కు లభించిన సంవత్సరం ----------------. **(1918)**

## 1 మార్కు ప్రశ్నలు :-

**1. తీవ్ర ఆర్థిక మాంద్యం అనగానేమి?**

వస్తువుల గిరాకీ పడిపోవడం వలన ధరలు క్షీణించడాన్ని తీవ్ర ఆర్థిక మాంద్యం అంటారు.

**2. కేంద్రరాజ్యాలు లేదా అక్షరాజ్యాలు ఏవి?**

జర్మనీ, ఇటలీ, జపాన్

**3. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేది?**

ఆస్ట్రియా యువరాజైన ఫెర్డినాండ్‌ను సెర్బియా జాతీయుడు హత్యచేయడం.

**4. సోషలిజం అనగానేమి?**

ఉత్పత్తి, పంపిణీ, వినిమయం ప్రభుత్వ నియంత్రణలో ఉండే ఆర్థిక వ్యవస్థ

**2 మార్కుల ప్రశ్నలు :-**

**1. పారిశ్రామీకీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారి తీసింది?**

1. పారిశ్రామికీకరణ వల్ల వస్తువుల ఉత్పత్తి పెరిగింది.
2. వస్తువుల ఉత్పత్తికి ముడిసరుకులు, అమ్మకాలకు మార్కెట్లు అవసరం అయ్యాయి.
3. మార్కెట్లు, వనరులపై ఆధిపత్యం కోసం పోటీ విపరీతంగా పెరిగింది.
4. ఫలితంగా సైనిక సమీకరణలు పెరిగి, ఆధునిక యుద్ధాలకు దారి తీసింది.

**2. ఒక దేశం రెండవ దేశంతో దురంహంకార పూరితంగా ప్రవర్తిస్తే, రెండవ దేశం కూడా అదేవిధంగా స్పందించాలా?**

1. ఒక దేశం దురుసుగా వ్యవహరిస్తే రెండవ దేశం అలానే ప్రవర్తించవలసిన అవసరం లేదు.
2. సమస్యలను పరిష్కరించుకోవడానికి శాంతి చర్చలను మార్గంగా ఎంచుకోవాలి.
3. దేశాల మనుగడకు పరస్పర సహకారం అవసరం.
4. అవసరమైతే ఐక్య రాజ్యసమితి సహకారాన్ని తీసుకుంటే చాలా మంచిది.

**3. ప్రపంచ ఆరోగ్యసంస్థ గురించి వ్రాయండి.**

1. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రధాన కార్యాలయ జెనీవాలో కలదు.
2. దీనిని 1948 ఏప్రిల్ 7న ఏర్పాటుచేసారు.
3. భయంకరమైన అంటువ్యాధుల నివారణకు కృషి చేస్తుంది.
4. ప్రపంచ వ్యాప్తంగా వైద్య సేవలను అందిస్తుంది.

## 14. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900 - 1950

1. 1917 మార్చి 8న సెయింట్‌పీటర్స్‌బర్గ్‌లో మహిళలు “రొట్టె” కోసం చేపట్టిన విప్లవం ----------------. **(1917 మార్చి విప్లవం/ రష్యన్ తొలి విప్లవం)**
2. 1917 అక్టోబరు లో జరిగిన విప్లవం ----------------. **(బోల్షివిక్ విప్లవం/నవంబరు విప్లవం)**
3. ఏ రష్యన్ జార్‌కు వ్యతిరేకంగా విప్లవం ---------------- జరిగింది. **(నికోలస్ - II)**
4. గ్రిగోరియన్ కేలండర్/క్రొత్త కేలండర్, పాత రష్యన్ కేలండరు కంటే ఎన్నిరోజులు ముందుంటుంది ----------------. **(13 రోజులు)**
5. బోల్షివిక్ పార్టీనాయకుడు ----------------. **(వ్లాడిమిర్‌లెనిన్)**
6. రష్యాలో “రక్తసిక్త ఆదివార విప్లవం” జరిగిన సంవత్సరం----------------. **(1905)**
7. కామిన్‌టర్న్ ఏర్పడిన సంవత్సరం ----------------. **(1919)**
8. రష్యాలో పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టినవారు ----------------. (స్టాలిన్ (1928))
9. 1924 లో లెనిన్ మరణం తరువాత రష్యన్ నాయకుడు ----------------. **(స్టాలిన్)**
10. ‘కామిన్‌టర్న్’ అన్న అంతర్జాతీయ సంస్థలో ముఖ్యపాత్ర పోషించిన భారతీయుడు ------. **(యం.ఎన్. రాయ్)**
11. “యూనిమల్‌ఫాం” అన్న వ్యంగ్య నవలను రచించినది ----------------. **(జార్జిఆర్వెల్)**
12. ఆర్థిక పరిస్థితి క్షీణించి గిరాకీ క్షీణిస్తున్నపుడు ప్రభుత్వం నిధులు ఖర్చుచేసి ఉపాధిని కల్పించాలని పేర్కొన్న అర్థశాస్త్రవేత్త ----------------. **(జె.యం. కీన్స్)**
13. అమెరికాలో క్రొత్త ఆర్థిక విధానం/ న్యూడీల్/నవవిధానం ప్రవేశపెట్టిన అమెరికా అధ్యక్షుడు ------------. **(ఎఫ్.డి. రూజ్వెల్ట్)**
14. ‘అన్నింటి కంటే బలమైన జాతికి ప్రపంచాన్ని ఓడించేహక్కు వుంది’ అని వాదించినది --------. **(హిట్లర్)**

15. ఆర్థిక మాంద్యకాలంలో ఏదేశంలోని పురుషులు "ఏ పని చెయ్యడానికైనా సిద్ధం" అని వ్రాసివున్న కార్డులు మెడలో తగిలించుకొని తిరిగేవారు----------------. (జర్మనీ)
16. జర్మన్ కార్మిక సమాఖ్యానాయకుడు ----------------. (రాబర్ట్‌లే)
17. "ఈ లోకంలోకి మహిళ తెచ్చే ప్రతి సంతానమూ ఒక యుద్ధమే" ----------------. (హిట్లర్)
18. జర్మనీ పార్లమెంట్/ దిగువసభను ---------------- అంటారు. (రీచ్‌స్టాగ్)
19. జర్మనీ 'వైమర్ గణతంత్ర రాజ్యం గా ప్రకటించబడిన తేది ----------------. (నవంబరు 9, 1918)
20. జర్మనీలో "ఎనేబ్లింగ్ యాక్ట్" ఆమోదించబడిన సంవత్సరం ----------------. (మార్చి 3, 1933)
21. జర్మనీలో "గెస్టాపో" అనగా ----------------. (రహస్య పోలీస్ బృందం)
22. జర్మన్ ప్రజల కారు ----------------. (వోక్స్‌వాగెన్)
23. జర్మనీలో ఆర్థిక పునర్నిర్మాణ బాధ్యతలను హిట్లర్ ఏ అర్థశాస్త్ర వేత్తకు అప్పగించాడు ----------------. (హజాల్మర్‌షాకిక్ట్)
24. జపాన్ పార్లమెంట్‌ను ---------------- అంటారు. (డైట్)
25. రష్యన్ జాతీయ అసెంబ్లీ ----------------. (డ్యూమా)

## 1 మార్కు ప్రశ్నలు :-

**1. ప్రపంచ యుద్ధాల అనంతరం ఏర్పడిన రెండు ప్రధాన సైద్ధాంతిక రాజకీయ శిబిరాలు ఏవి?**

1. USSR నాయకత్వంలో కమ్యూనిస్టు శిబిరం
2. అమెరికా నాయకత్వంలో ప్రజాస్వామిక – పెట్టుబడిదారీ శిబిరం

**2. సామాజిక భద్రతా విధానం అంటే ఏమిటి?**

పదవీ విరమణ పింఛను, నిరుద్యోగ భీమా, వికలాంగులకు, అనాథపిల్లలకు ప్రయోజనం చేకూర్చే శాశ్వత విధానం.

## 2 మార్కుల ప్రశ్నలు :-

**1. భారత దేశంలో ఈనాడు సంక్షేమ రాజ్యంలోని ఏ అంశాలు అమలులో ఉన్నాయి?**

1. వికలాంగులు, వితంతువులు, ముసలివారికి పెన్షన్లు మంజూరు చేయడం.
2. పిల్లలకు మధ్యాహ్న భోజనం.
3. పావలా వడ్డీ రుణాలు, సబ్సిడీ బియ్యం పంపిణీ.
4. 100 రోజులు ఉపాధి హామీతో ఉపాధి అవకాశాలను కల్పించడం.

**2. పిల్లల్ని పెంచే శ్రమ, బాధలకే మహిళలు పరిమితం కావాలన్న దృక్పథంతో మీరు ఏకీభవిస్తారా?**

1. నేను దీనితో ఏకీభవించను. అవనిలోనూ, ఆకాశంలోనూ సగభాగం మహిళలు.
2. పురుషులతో పాటు స్త్రీలకూ సమాన అవకాశాలు ఉన్నాయి.
3. కాబట్టి వారు కూడా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.
4. కేవలం పిల్లల్ని పెంచడం, వంటింటికి పరిమితం కారాదు.

**3. తీవ్ర ఆర్థిక మాంద్యంలో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్లు ఏమిటి?**

1. యుద్ధ నష్టపరిహార చెల్లింపుల కారణంగా జర్మనీ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది.
2. మాంద్యం యొక్క ప్రభావం అన్ని దేశాల కంటే జర్మనీపై ఎక్కువగా పడింది.
3. పారిశ్రామిక ఉత్పత్తి కనిష్ట స్థాయికి చేరింది.
4. "ఏ పని చేయడానికైనా సిద్ధం" అన్న బోర్డులు మెడలో వేసుకుని పురుషులు వీధులలో పని కోసం తిరిగేవారు

**4. నాజీ పాలనలో తీసుకొచ్చిన రాజకీయ మార్పులు ఏమిటి?**

1. రాజకీయ పార్టీల తొలగింపు
2. ప్రసార సాధనాలు, న్యాయ వ్యవస్థలపై పూర్తి నియంత్రణ
3. నిరంకుశంగా పరిపాలించడం.
4. పరిపాలనలో పార్లమెంట్ యొక్క ప్రాధాన్యతను తగ్గించడం.

## 15. వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు

1. చైనాను పరిపాలించిన చివరి రాజవంశం ----------------. **(మంఘూవంశం)**
2. ఆధునిక చైనా నిర్మాత ----------------. **(సన్‌యెట్-సేన్)**
3. సన్‌యెట్‌సేన్ 3 సిద్ధాంతాలు (సన్,మిన్,చుయి) ------. **(1. జాతీయవాదం 2. ప్రజాస్వామ్యం 3. సామ్యవాదం)**
4. చైనాను సైనికదేశంగా మలుచుటకు ప్రయత్నించినది ----------------. **(సన్‌యెట్‌సేన్)**
5. చైనాలో "రైతాంగ విప్లవం" తీసుకొచ్చినది ----------------. **(చియాంగ్‌కైషేక్)**
6. చైనాలో 1934-35 మధ్య "Long March" పాదయాత్ర చేపట్టినది -------------. **(మావోజెడాంగ్)**
7. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఏర్పడిన సంవత్సరం ----------------. **(1949)**
8. వియత్నాం ఏ దేశపు వలస ----------------. **(ఫ్రెంచి)**
9. 1930 "వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీని" స్థాపించినది----------------. **(హెూ.చి.మిన్)**
10. ఏజెంట్ ఆరెంజ్ అనగా ----------------. **(ఆకులు రాలిపోయేలా చేసి మొక్కలను చంపే విషం)**
11. నైరుతి నైజీరియాలో నివశించుప్రజలు ----------------. **(యెరుభాతెగ)**
12. నైజీరియా స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం ----------------. **(అక్టోబరు 1, 1963)**
13. ప్రముఖ మానవ హక్కుల కార్యకర్త, పర్యావరణవాది ----------------. **(కెన్‌సారోవివా)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. ఖండాంతర్గత ఆఫ్రికా వాదం అనగానేమి?**

దేశ, తెగ తేడాలు లేకుండా ఆఫ్రికా ప్రజలందరినీ ఒకటిగా చేయడం.

**2. ఇండో-చైనా కమ్యూనిస్టు దేశాలు ఏవి?**

ఎ) వియత్నాం బి) లావోస్ సి) కాంబోడియా

**3. 20వ శతాబ్దంలో చైనాను పరిపాలించిన రాజవంశం ఏది?**

మంచూ రాజవంశం

**4. సన్-యెట్-సేన్ సిద్ధాంతాలు ఏవి?**

జాతీయవాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం (సన్,మిన్,చుయి).

**<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>**

**1. బ్రిటన్‌కు చెందిన వలసలలో ఆసియాలో ఒక ప్రాంతాన్ని, ఆఫ్రికా లో ఒక ప్రాంతాన్ని గుర్తించండి.**

ఆసియా వలస ప్రాంతాలు : భారత్, చైనా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్

ఆఫ్రికా వలస ప్రాంతాలు : దక్షిణాఫ్రికా, నైజీరియా, ఈజిప్ట్, జింబాబ్వే

**2. జాతీయ భావం అంటే ఏమిటి? అది ఎలా రూపు దిద్దుకుంటుంది?**

1. ఐరోపాలో జాతీయతాభావం ఒక ముఖ్యమైన కారకంగా ఉండేది.
2. ఫ్రెంచి విప్లవం జాతీయవాదం అభివృద్ధి చెందడానికి మార్గం సుగమం చేసింది.
3. జాతీయతాభావం ఒక్కోసారి జాత్యహంకారంగా రూపు దిద్దుకుంటుంది.
4. ఐరోపాలో జాతీయవాదం వ్యాపించడానికి తత్వవేత్తలు, విద్యావంతుల కృషి అభినందనీయం.

**3. యువ చైనీయులు పాత సాంప్రదాయాలను, విదేశీ శక్తులను ఎందుకు వ్యతిరేకించారు?**

1. పాత సాంప్రదాయాలు విదేశీ శక్తులు చైనా అభివృద్ధికి నిరోధకాలని యువ చైనీయులు భావించారు.
2. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, ప్రజాస్వామ్యం, జాతీయవాదం ద్వారా చైనా ముందుకు వెళ్ళాలని ఒక తరం ఉద్యమించింది.
3. సాధారణ భాష, లిపిలను అనుసరించడం మహిళల పరాధీనత, ఆడపిల్లల పాదాలు కట్టివెయ్యడం వంటి వాటిని వ్యతిరేకించారు.
4. వివాహంలో సమానత్వం, పేదరికాన్ని అంతం చెయ్యడానికి ఆర్థిక అభివృద్ధి వంటి సంస్కరణల్ని వారు ప్రతిపాదించారు.
5. దేశ వనరులను నియంత్రిస్తున్న విదేశీయులను తరిమివెయ్యాలని యువ చైనీయులు భావించారు.

**4. యుద్ధంలో గెలవడానికి చైనా కమ్యూనిస్టు పార్టీకి భూసంస్కరణలు ఎలా దోహదపడ్డాయి?**

1. కమ్యూనిస్టు పార్టీ భూస్వాముల నుండి భూమిని స్వాధీనం చేసుకుంది.
2. స్వాధీనం చేసుకున్న భూమిని పేద రైతాంగానికి పునఃపంపిణీ చేసింది.
3. భూసంస్కరణల కారణంగా పార్టీకి బలమైన సామాజిక పునాది ఏర్పడింది.
4. భూమిలేని రైతాంగం వేలాదిగా సిసిపి పార్టీలోచేరారు.

**5. నైజీరియాలోని చమురు వనరులలో అధిక భాగం ఆగ్నేయ భాగంలో ఉన్నాయి. చమురు లాభాలలోని అధిక భాగం తమకు చెందాలని ఈబూలు భావిస్తారు. చమురు సంపదతో ఉత్తర ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్యటాన్ని వాళ్లు వ్యతిరేకిస్తున్నారు. ఈ సమస్యకు సరైన, న్యాయపూరితమైన పరిష్కారం ఏమిటి?**

1. ఖనిజ సంపద దేశం మొత్తానికి చెందుతుంది,
2. వీటిపై అన్ని ప్రాంతాలకు సమానమైన హక్కులు ఉంటాయి.
3. దేశ ప్రజల సంక్షేమ కోసం వీటిని ఉపయోగించే అధికారం ప్రభుత్వానికి ఉంది.
4. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం వనరులను ఏ ప్రాంతానికైనా తరలించవచ్చు.
5. కావున ఈబూల యొక్క డిమాండ్ సరి అయినది కాదు అని నా అభిప్రాయం.

**6. పౌరుల పైన, అడవుల మీద నాపాలం, ఏజెంట్ ఆరెంజ్ వంటి రసాయనిక ఆయుధాలను అమెరికా ఉపయోగించటం సరైనదేనా?**

1. ఇది సరైనది కాదని నా అభిప్రాయం.
2. దీని వలన వియత్నాంలో 14% సాగు భూమి పనికిరాకుండా పోయింది.
3. శక్తివంతమైన రసాయన ఆయుధాలను వాడటం వల్ల పిల్లల మెదడు దెబ్బతింది.
4. రసాయన ఆయుధాల ప్రభావం వల్ల క్యాన్సర్, చర్మవ్యాధులు సోకాయి.
5. పుట్టిన పిల్లలలో సైతం అవయవలోపాలు ఏర్పడానికి ఈ విషమేకారణం.

7. **అమెరికా అంతటి బలమైన దేశాన్ని వియత్నాం వంటి చిన్న దేశం ఎలా ఎదిరించగలిగింది?**

1. వియత్నాం ప్రజలకు దేశభక్తి, జాతీయతాభావం ఎక్కువ.
2. వియత్నాం ప్రజల శక్తి సామర్థ్యాలను అమెరికా తక్కువగా అంచనా వేసింది.
3. అంతేకాకుండా వియత్నాం లక్షలాది పేద రైతాంగ నిబద్ధతను అమెరికా తక్కువ అంచనా వేసింది.
4. జాతీయతాభావంతో ప్రేరణ పొంది భూసంస్కరణలతోఉత్సాహం పొందిన వియత్నాం పేద రైతాంగం ప్రపంచంలో కెల్లా మేటి సైన్యాన్ని ఓడించడంలో కీలకపాత్ర పోషించింది.

8. **స్వతంత్ర నైజీరియా దేశం ఎదుర్కొంటున్న సవాళ్లు ఏమిటి?**

**నైజీరియా :**

1. స్వాతంత్ర్యం సాధించిన కొద్ది కాలంలోనే ఆ దేశంలో పౌర యుద్ధం చెలరేగింది.
2. దీనికి కారణం ప్రజాస్వామిక, న్యాయపూరిత సమతుల్యం సాధించలేకపోవడం.
3. బహుళజాతి కంపెనీలపై ప్రభుత్వం నియంత్రణను సాధించలేకపోయింది.
4. సైనిక పాలనాధికారుల చర్యలపై అదుపును పొందలేకపోవడం వంటి సమస్యలను నైజీరియా ఎదుర్కొన్నది.

## 16. భారతదేశ జాతీయోద్యమం - దేశవిభజన స్వాతంత్ర్యం : 1939 - 1947

1. రెండవ ప్రపంచ యుద్ధకాలం నాటి ఇంగ్లాండు ప్రధాని ----------------. **(విన్‌స్టన్ చర్చిల్)**
2. ముస్లింలీగ్ ఏర్పడిన సంవత్సరం ----------------. **(1906)**
3. ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయబడిన సంవత్సరం ----------------. **(1909)**
4. "సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా" అన్న కవిత వ్రాసిన ఉర్దూ కవి ---------. **(మొహ్మద్ ఇక్బాల్)**
5. వాయువ్య ముస్లిం రాష్ట్ర ఆవశ్యకత గురించి మాట్లాడినది -------------. **(మొహ్మద్ ఇక్బాల్)**
6. పాకిస్తాన్ పేరును రూపొందించినది -------------. **(చౌదరీరెహ్మత్ ఆలీ)**
7. ముస్లింలీగ్ నాయకుడు -------------. **(మహమ్మద్ ఆలీ జిన్నా)**
8. క్రిప్స్‌రాయభారం జరిగిన సంవత్సరం -------------. **(1942)**
9. భారత జాతీయ సైన్యం (INA) ను ఏర్పాటు చేసినది -------------. **(సుభాష్‌చంద్రబోస్)**
10. క్రిప్స్ దౌత్యం విఫలం కావడంతో గాంధీజీ 1942లో ఏ ఉద్యమం చేపట్టాడు-------------. **(క్విట్‌ఇండియా ఉద్యమం (1942 ఆగస్టు))**
11. కాబినెట్‌మిషన్/బ్రిటీష్ మంత్రివర్గం ఏ సంవత్సరంలో భారతదేశానికి వచ్చినది -------------. **(1946)**
12. ముస్లింలీగ్ తమప్రత్యక్ష కార్యచరణదినంగా ------------- ను ప్రకటించినది. **(ఆగస్టు 16, 1946)**
13. భారతదేశంలో చివరి వైశ్రాయి -------------. **(మౌంట్‌బాటన్)**
14. గాంధీజీని హత్యచేసినది -------------. **(నాథూరాం గాడ్సే)**
15. గాంధీజీ హత్యగావించబడిన సంవత్సరం -------------. **(1948, జనవరి 30)**
16. గాంధీజీ చనిపోవడానికి ముందు అన్న మాటలు -------------. **('హే, రాం')**
17. స్వదేశీ సంస్థానాల విలీనకర్త -------------. **(సర్దార్‌వల్లభాయ్‌పటేల్)**
18. భారతప్రభుత్వం, రాజభరణాలు, రాచకుటుంబీకుల బిరుదులను రద్దుచేసిన సంవత్సరం --------. **(1971)**
19. భారతదేశపు బిస్మార్క్ -------------. **(వల్లభాయ్ పటేల్)**

**1 మార్కు ప్రశ్నలు :-**

1. **భారత స్వాతంత్రోద్యమంలో సుభాష్‌చంద్రబోస్, మహాత్మాగాంధీలు అనుసరించిన మార్గాలు ఏమిటి?**

సుభాష్‌చంద్రబోస్ – సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటీషు వారికి వ్యతిరేకంగా యుద్ధం చేయడం.
మహాత్మాగాంధీ – సత్యం, అహింసా మార్గాలు.

2. **INAను విస్తరించండి. దీనికి ఎవరు నాయకత్వం వహించాడు?**

భారత జాతీయ సైన్యం. సుభాష్ చంద్రబోస్ దీని నాయకులు

3. **పాకిస్తాన్ అన్న పేరును రూపొందించిందెవరు?**

చౌదరీ రెహ్మత్ అలీ

**2 మార్కుల ప్రశ్నలు :-**

1. **1935 చట్టం ఇచ్చిన అధికారాలకు భారతీయులు బ్రిటిష్ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలా?**
   1. ఈ చట్టం ప్రకారం చాల కొద్ది మందికి మాత్రమే ఓటు హక్కు కల్పించారు.
   2. 1937 ఎన్నికలలో కాంగ్రెస్ నెగ్గినా పాలన బ్రిటిష్ గవర్నర్ పేరు మీదుగా జరిగేది.
   3. పెరుగుతున్న జాతీయభావ తీవ్రతను తగ్గించడానికి మాత్రమే ఈ చట్టాన్ని చేసారు.
   4. బ్రిటిష్ ప్రభుత్వం పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండవలసిన అవసరం లేదని నా అభిప్రాయం.
2. **అల్ప సంఖ్యాక వర్గాల భయాలు, సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత గురించి చర్చించండి.**
   1. అల్పసంఖ్యాక వర్గాల భయాలు, సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది.
   2. లేదంటే అల్ప సంఖ్యాక వర్గాలలో అభద్రతా భావం పెరిగిపోతుంది.
   3. అదే జరిగితే వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తయారయ్యే అవకాశం ఉంది.
   4. దాని వలన మొత్తం సమాజంలో సామరస్య పూర్వక వాతావరణం దెబ్బతింటుంది.
3. **భారత సైనికులు భారత జాతీయ సైన్యంలో ఎందుకు చేరారు?**
   1. భారతదేశంకు బ్రిటిష్‌వారి అధికారం నుండి విముక్తి కిలిగించడానికి.
   2. సుభాష్ చంద్రబోస్ యొక్క పోరాట స్ఫూర్తి వలన వీరు ఉత్తేజితులయ్యారు.
   3. మాతృభూమి ఋణం తీర్చుకోవడానికి వీరు భారత జాతీయసైన్యంలో చేరారు.
4. **నాయకులుగా ఆరాధించిన భారత జాతీయ సైనికులను బ్రిటిష్ వాళ్లు విద్రోహులుగా పరిగణించి, విచారించి, ఉరితీయడం ఇతర భారతీయులను ఎలా ప్రభావితం చేసి ఉంటుంది?**
   1. వీరులను దేశద్రోహులుగా ముద్రవేయడం సామాన్య ప్రజానీకాన్ని కలిచివేసింది.
   2. ప్రజలలో జాతీయ చైతన్యం వెల్లివిరిసింది.
   3. హిందూ, ముస్లిం‌లు విభేదాలు మరిచి సైనికుల కోసం ప్రార్థనలు చేసారు.
   4. దేశంలో పలుచోట్ల అల్లర్లు చెలరేగాయి. సంఘటన ద్వారా యువత ఎక్కువగా ప్రభావితం అయ్యారు.
5. **ప్రజాఉద్యమాలలో మతపర తేడాలను పట్టించుకోలేదని గమనించాం. ఈ ఉద్యమాలలో ప్రజల ఐకమత్యానికి కారణం ఏమిటి?**
   1. తమ ఉమ్మడి బాధలకు బ్రిటిష్ పాలనే కారణం అని భావించడం.
   2. మతం కన్నా దేశ ప్రయోజనాలకు ప్రాముఖ్యతనివ్వడం.
   3. ఐకమత్యమే మహాబలం అని గుర్తించడం.
   4. పైకారణాల వలన మతపరమైన తేడాలను ప్రజలు పట్టించుకోలేదు.

6. **కాంగ్రెస్‌కు ఆమోదయోగ్యం కాని ముస్లిం లీగు కోరికలు ఏమిటి? కాంగ్రెస్ పేర్కొన్న కారణాలతో మీరు ఏకీభవిస్తారా?**

1. కార్యనిర్వాహక వర్గంలో సంపూర్ణ అధికారాలను ముస్లింలీగ్ కోరుకోవడం కాంగ్రెస్ వారికి ఇష్టంలేదు.
2. భారతీయ ముస్లింలకు తామే ఏకైక ప్రతినిధి అని ముస్లింలీగ్ ప్రకటించడం.
3. ముస్లింలీగ్ ప్రజల మధ్య విభజన తీసుకువస్తుందని కాంగ్రెస్ వారి అంచనా.
4. వీటిని దృష్టిలో పెట్టుకున్నట్లయితే నేను కాంగ్రెస్ వారి అభిప్రాయాలతో ఏకీభవిస్తాను.

7. **యూదులు, ఇతర సమూహాలపట్ల జర్మనీ దారుణంగా వ్యవహరించిన నేపథ్యంలో జర్మనీకి గానీ, జపానుకి గానీ మద్ధతు ఇవ్వడం నైతికంగా సరైనదేనా?**

1. మితిమీరిన జాత్యహంకారం వలన యూదులను చంపడం జరిగింది.
2. అఖిల ఆసియావాదంతో మితిమీరిన దురాక్రమణలకు జపాన్ పాల్పడింది.
3. సకల మానవ హక్కులను ఉల్లంఘించిన ఈ దేశాల చర్యలకు మనం మద్దతివ్వడం సరైనది కాదని నా అభిప్రాయం.

9. **బ్రిటిష్ పాలకులు తమ "విభజించు-పాలించు" విధానాన్ని భారత్ లో ఏ విధంగా అమలు చేసారు?**

1. బ్రిటిష్‌వారు మతపరంగా విభజనకు ఆలోచన చేసారు.
2. ముస్లింలీగ్‌ను పరోక్షంగా సమర్థించారు.
3. ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాల ఏర్పాటుచేసారు.
4. హిందూ, ముస్లింల మధ్య చీలిక తీసుకువచ్చారు.

## 17. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

1. భారత రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు జరిగిన సంవత్సరం --------------. (1946 జులై)
2. రాజ్యాంగ పరిషత్‌కు బ్రిటిష్ పాలిత రాష్ట్రాల నుండి ఎన్నుకొన్న సభ్యుల సంఖ్య -----------. (292 మంది)
3. 1946 డిసెంబర్ 13న రాజ్యాంగసభలో ఉద్దేశాల తీర్మానం ప్రవేశపెట్టినది ---------. (జవహర్‌లాల్ నెహ్రూ)
4. రాజ్యాంగ ముసాయిదా కమిటి అధ్యక్షులు --------------. (బి.ఆర్. అంబేద్కర్)
5. రాజ్యంగసభ అధ్యక్షులు --------------. (డా॥ బాబూ రాజేంద్రప్రసాద్)
6. రాజ్యాంగం ఆమోదించబడిన తేది --------------. (1949 నవంబరు 26)
7. రాజ్యంగం అమలులోకి వచ్చిన తేది --------------. (1949 నవంబరు 26)
8. భారతదేశంలో వున్న పౌరసత్వం --------------. (ఏకపౌరసత్వం)
9. అమెరికాలో వున్న పౌరసత్వం --------------. (ద్వంద్వపౌరసత్వం)
10. భారత సమాఖ్యవిధానం -------------- దేశపు సమాఖ్య విధానాన్ని పోలివుంది. (కెనడా)
11. కేంద్రజాబితాలోని అంశాలపై చట్టాలుచేసేది --------------. (పార్లమెంట్)
12. రాష్ట్రజాబితాలోని అంశాలపై చట్టాలు చేసేది --------------. (రాష్ట్రప్రభుత్వం)
13. ఉమ్మడి జాబితాలోని అంశాలపై చట్టాలు చేసేది --------------. (కేంద్ర - రాష్ట్రప్రభుత్వాలు)
14. ముసాయిదా రాజ్యాంగం 1935 చట్టానికి నకలు" అని విమర్శించినది ---------. (మౌలానా హస్రత్ మొహానీ)
15. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ పీఠికకు చేర్చిన అంశాలు --------. (లౌకిక, సామ్యవాదం)
16. రాజ్యాంగంలోని కొన్ని అంశాలను ఎప్పటికీ మార్చడానికి వీలులేదని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చినది --------------. (కేశవానంద భారతికేసు)
17. భారతదేశపు మొదటి రాష్ట్రపతి --------------. (డా॥ బాబూరాజేంద్రప్రసాద్)

**1 మార్కు ప్రశ్నలు :-**

**1. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఏఏ మౌలిక ఆదర్శాలు పొందుపరచబడ్డాయి?**

ప్రజాస్వామ్యం, సామ్యవాదం, లౌకిక, గణతంత్ర, సర్వసత్తాక, న్యాయం, స్వేచ్ఛ మరియు సమానత్వం.

**2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఖచ్చితమైన అధికారాలను ఏ రకమైన రాజ్యాంగం ఇస్తుంది?**

ఫెడరల్ రాజ్యాంగం/సమాఖ్య రాజ్యాంగం.

**3. భారత రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?**

జనవరి 26, 1950.

**4. రాజ్యాంగ ముసాయిదాను తయారు చేయడానికి ముసాయిదా కమిటీకి ఎంతకాలం పట్టింది?**

రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు.

**5. ఆదేశ సూత్రాలు అనగానేమి?**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన, చట్టాలు, విధానాల రూపకల్పన చేయు సమయంలో పాటించవలసిన, చట్టబద్ధతలేని నియమాలు.

**2 మార్కుల ప్రశ్నలు :-**

**1. భారతదేశ ప్రజలం అయిన మేము "అన్న పదాలతో భారతదేశ రాజ్యాంగం మొదలు అవుతుంది. భారతదేశ ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పడం సమర్ధనీయమేనా?**

1. అవును ఇది సమర్ధనీయమే.
2. ఎందుకంటే భారతదేశంలో సార్వభౌమాధికారం ప్రజల చేతులలో ఉండే విధంగా రాజ్యాంగం ఏర్పాటు చేసారు.
3. దీనికి సూచికగానే "భారత ప్రజలం అయిన మేము" అనే మాటతో రాజ్యాంగం మొదలు అవుతుంది.

**2. పాఠశాల మొత్తానికి ఒక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటే ఎవరెవరు అందులో భాగస్వాములు కావాలి? ఎలా భాగస్వాములు కావాలి?**

1. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది.
2. విద్యార్థినీ, విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు.
3. పాఠశాల యాజమాన్య కమిటీవారు.
4. అందరూ సమిష్టిగా పాల్గొని పాఠశాలకు చక్కని రాజ్యాంగం నిర్మించవచ్చు.

**3. బ్రిటన్ రాజు, భారత అధ్యక్షుడి స్థానాలలో తేడా ఏమిటి?**

| **బ్రిటన్ రాజు** | **భారతదేశ అధ్యక్షుడు** |
|---|---|
| 1. రాజు పదవి వంశ పారంపర్యంగా వస్తుంది. | 1. రాష్ట్రపతిని పార్లమెంట్ పరోక్షంగా ఎన్నుకుంటుంది. |
| 2. రాజు జీవిత కాలంపాటు పదవిలో కొనసాగుతాడు. | 2. రాష్ట్రపతి 5 సంవత్సరాలపాటు పదవిలో కొనసాగుతాడు. |
| 3. రాజు దేశాధ్యక్షునిగా వ్యవహరిస్తాడు | 3. రాష్ట్రపతి నామ మాత్ర దేశధ్యక్షునిగా వ్యవహరిస్తాడు. |

**4. భారతీయ సమాఖ్య వ్యవస్థకు, అమెరికా సమాఖ్య వ్యవస్థకు మధ్య ముఖ్యమైన తేడాలను పేర్కొనండి?**

| భారత సమాఖ్య వ్యవస్థ | అమెరికా సమాఖ్య వ్యవస్థ |
|---|---|
| 1. ఏకపౌరసత్వం ఉంటుంది. | 1. ద్వంద్వ పౌరసత్వం ఉంటుంది. |
| 2. పూర్తి అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది. | 2. అధికారం అంతా అధ్యక్షుని చేతిలో ఉంటుంది. |
| 3. ఏకీకృత న్యాయవ్యవస్థ ఉంటుంది. | 3. ఏకీకృత న్యాయవ్యవస్థ ఉండదు. |
| 4. సివిల్, క్రిమినల్ చట్టాలలో సారూప్యత ఉంటుంది. | 4. సివిల్, క్రిమినల్ చట్టాలలో సారూప్యత కనిపించదు. |

**5. రాజ్యాంగానికి 73వ సవరణ చేసిన తరువాత ఎటువంటి స్వయం ప్రతిపత్తి కల్పించారో తెలుసుకోండి?**

1. గ్రామాలకు స్వయం ప్రతిపత్తి కల్పించారు.
2. గ్రామ సభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్లు, మూడంచెల పంచాయితీ వ్యవస్థ అమలు చేసారు.

**6. భారత రాజ్యాంగంలోని మౌలిక అంశాలకు సంబంధించి మీరు గుర్తించిన ఉదాహరణలు, వివరణలు పేర్కొనండి.**

1. 1970లో లౌకిక, సామ్యవాద అనే పదాలను రాజ్యాంగ ప్రవేశికలో చేర్చడం.
2. కేశవానంద భారతి కేసులో ప్రాథమిక హక్కుల గురించి చర్చించుట.
3. ప్రాథమిక విధులను రాజ్యాంగానికి చేర్చడం.
4. పౌరులు తమ హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన వివిధ రకాల రిట్లను చేర్చడం.

**7. భారత ప్రభుత్వ ఏకీకృత, సమాఖ్య సూత్రాలను పేర్కొనండి.**

| ఏకీకృత లక్షణాలు | సమాఖ్య లక్షనాలు |
|---|---|
| 1. ఏక పౌరసత్వం | 1. లిఖిత రాజ్యాంగం ఉంటుంది. |
| 2. చట్టాల నిర్మాణంలో కేంద్రానికి ఆధిక్యత | 2. అధికారాల విభజన |
| 3. ఏకీకృత న్యాయవ్యవస్థ | 3. స్వతంత్ర ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థ |
| 4. అఖిల భారత సర్వీసుల ఏర్పాటు | |

## 18. స్వతంత్ర భారతదేశం మొదటి 30 సంవత్సరాలు - 1947 - 977

1. భారతదేశంలో ఎన్నికలు నిర్వహించునది -------------. **(భారత ఎన్నికల సంఘం)**
2. భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికలు జరిగిన సంవత్సరం -------------. **(1952)**
3. స్వతంత్ర భారత మొదటి ప్రధాన మంత్రి -------------. **(జవహర్‌లాల్ నెహ్రూ)**
4. ప్రస్తుత భారత ప్రధానమంత్రి -------------. **(నరేంద్రమోడీ)**
5. ప్రస్తుత భారతరాష్ట్రపతి -------------. **(ప్రణబ్‌ముఖర్జీ)**
6. భారతదేశంలో రాష్ట్రాలు ------------- కేంద్రపాలిత ప్రాంతాలు వరుసగా -------------. **(29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు)**
7. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించిన సంవత్సరం -------------. **(1956)**
8. 1953లో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ(SRC) సంఘంలో సభ్యులు -------------. **(ఫజుల్‌ఆలీ, కె.యం.ఫణిక్కర్, హృదయనాథ్‌కుంజ్రు)**

9. ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసినది ----------------.

**(పొట్టి శ్రీరాములు (58 రోజులు)1952 అక్టోబర్‌లో మరణం)**

10. ప్రణాళికా సంఘం ఏర్పడిన సంవత్సరం -------------. **(1950)**

11. మొదటి పంచవర్ష ప్రణాళిక (1951-56) ప్రధానలక్ష్యం-------------. **(వ్యవసాయం)**

12. 2వ పంచవర్ష ప్రణాళిక (1956-61) ప్రధానలక్ష్యం -------------. **(పరిశ్రమల అభివృద్ధి)**

13. అలీన విధాన రూపశిల్ప -------------. **(జవహర్‌లాల్ నెహ్రూ)**

14. మొదటి భాషాప్రయుక్త రాష్ట్రం -------------. **(ఆంధ్రప్రదేశ్)**

15. పంచశీల సూత్రాలు రూపొందించినవారు -------------. **(జవహర్‌లాల్ నెహ్రూ)**

16. భారత్-చైనాల మధ్య యుద్ధం జరిగిన సంవత్సరం -------------. **(1962)**

17. 1964లో జవహర్‌లాల్‌నెహ్రూ మరణం తరువాత భారత ప్రధాని -----------. **(లాల్‌బహదూర్ శాస్త్రి)**

18. దక్షిణ భారతదేశంలో హిందీవ్యతిరేక ఉద్యమం నడిపినది -------------. **(DMK పార్టీ(తమిళనాడు))**

19. అధికార భాషాచట్టం ఆమోదించబడిన సంవత్సరం -------------. **(1963)**

20. 1969లో అసోంలోని ఖాసి, జైంతియా, గారో గిరిజన ప్రాంతాలతో ఏర్పడిన రాష్ట్రం--------. **(మేఘాలయ)**

21. జమ్ము & కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన నిబంధన-------------. **(Article 370)**

22. బంగ్లాదేశ్ ఏర్పడిన సంవత్సరం -------------. **(1971)**

23. "గరీబీ హటావో" నినాదం ఇచ్చిన ప్రధాని -------------. **(ఇందిరా గాంధీ)**

24. దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన ప్రధాని -------------. **(ఇందిరా గాంధీ)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. భారతదేశంలో ప్రస్తుతం ఎన్ని రాష్ట్రాలు, ఎన్ని కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి?**

భారతదేశంలో ప్రస్తుతం 29 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు ఉన్నాయి.

**2. భారతదేశంలో ఇటీవల ఏర్పడిన కొత్త రాష్ట్రాలు ఏవి?**

చత్తీస్‌ఘడ్, ఉత్తరాంచల్, జార్ఖండ్, తెలంగాణా

**3. ప్రచ్ఛన్నయుద్ధం అనగానేమి?**

అమెరికా, రష్యాల మధ్య ఏర్పడిన ఉద్రిక్త వాతావరణాన్ని ప్రచ్ఛన్న యుద్ధం అంటారు.

**4. అలీన విధానం అనగానేమి?**

అమెరికా, రష్యా కూటములలో దేనివైపు చేరకుండా తటస్థంగా వుండే విదేశాంగ విధానం.

**5. సార్వత్రిక వయోజన ఓటుహక్కు అంటేఏమిటి?**

కుల, మత, లింగ వివక్షత లేకుండా, 18 సంవత్సరాల వయస్సు నిండిన వారందరికీ ఓటుహక్కు కల్పించడం.

**6. జాతీయాకరణ అనగానేమి?**

ఒక సంస్థను గాని, ఏజన్సీని గానీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని జాతీయాకరణ అంటారు.

**<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>**

**1. ప్రజలందరికీ ఓటు హక్కు లేకపోతే మనది ప్రజాస్వామిక దేశమని చెప్పుకోవడానికి వీలు ఉండేదా?**

1. నిర్దిష్ట కాలానికి ఎన్నికలు జరగాలి. ఓటు హక్కు ఉండాలి.

2. స్వేచ్ఛగా ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉండాలి.
3. శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల మధ్య సమన్వయం ఉండాలి.
4. పై లక్షణాలు లేని దేశాన్ని ప్రజాస్వామ్య దేశమని చెప్పుకోవడానికి వీలులేదు.

**2. క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించడం అనేది ప్రజాస్వామ్యం నెలకొల్పడానికి స్పష్టమైన సంకేతం. ఈ వ్యాఖ్యానంతో మీరు ఏకీభవిస్తారా? కారణాలు పేర్కొనండి.**

నేను ఈ వ్యాఖ్యనంతో ఏకీభవిస్తాను.

**కారణాలు :**

1. ఎన్నికల వలన ప్రజాస్వామ్యం నిత్య నూతనంగా మనగలుగుతుంది.
2. క్రమం తప్పకుండా ఎన్నికలను నిర్వహించడం వలన నియంతృత్వ పరిపాలన ఏర్పడే అవకాశం ఉండదు.
3. ప్రజాస్వామ్య నిబద్ధతకు ఎన్నికలు ఒక నిదర్శనం.

**3. 1956లో భాషా ప్రాతిపదిక రాష్ట్రాలను ఏర్పాటుచేస్తున్నప్పుడు గిరిజన భాషలను ఎందుకు పట్టించుకోలేదు?**

1. గిరిజనులు దేశంలో చెల్లా చెదురుగా అక్కడక్కడ ఉన్నారు.
2. వారి భాషకు లిపిలేదు. రాజ్యాంగం కూడా వారి భాషలను గుర్తించలేదు.
3. వారికి ఒక ప్రాంతంలో రాష్ట్రాన్ని ఏర్పాటుచేయడం కుదరదు.
4. అందువలన గిరిజన భాషలను పట్టించుకోలేదు.

**4. భాక్రా ఆనకట్ట గురించి చర్చించండి.**

1. భాక్రానంగల్ ఆనకట్ట హిమచల్‌ప్రదేశ్‌లోని సట్లేజ్ నదిపై నిర్మించబడింది.
2. ఇది బహుళార్థ (అనేక ప్రయోజనాలు) సాధక పథకం.
3. ఇది వ్యవసాయాభివృద్ధికి ఎక్కువగా తోడ్పడింది.
4. దీనివలన పంటల దిగుబడి పెరిగింది, వరదల నియంత్రణకు ఉపయోగపడింది.

**5. జాతీయ భాష అవసరం ఉందా?**

1. విభిన్న భాషల కూడలి మన భారతదేశం.
2 కొన్ని భారతీయ భాషలు వాడుకలో ఉన్నా వాటికి లిపిలేదు.
3. ఎక్కువ మంది మాట్లాడే భాషను అధికార భాషగా గుర్తించాలి.
4. ఏది ఏమైనా దేశ మనుగడకు, సాంస్కృతిక ఐక్యతకు జాతీయ భాష అవసరం.

**6. అన్ని భాషలకు సమానమైన హోదా ఉండాలా?**

1. భారతదేశంలో సుమారు 1652 భాషలు కలవు.
2. మనదేశంలో అన్ని భాషలకు సమానమైన హోదాలు కల్పించలేము.
3. రాజ్యాంగం గుర్తించిన భాషలకు మాత్రమే సమాన హోదాను ఇవ్వడం సమంజసంగా ఉంటుంది.

**7. అత్యవసర పరిస్థితి కాలంలో ఏ విధమైన వ్యవస్థాగత మార్పులు వచ్చాయి?**

1976 సంవత్సరంలో చేయబడిన 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అనేక సంస్థాగత మార్పులు చోటు చేసుకున్నాయి.

అవి : 1. ఎన్నికల వివాదాలలో న్యాయస్థానాలకు చోటు లేకుండా చెయ్యటం.

2. రాష్ట్ర ప్రభుత్వాలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచడం.
3. సామాజిక, ఆర్థిక మార్పుకి ఉద్దేశించిన చట్టాలకు "న్యాయస్థానాల నుంచి సాధ్యమైనంత రక్షణను కల్పించడం.
4. న్యాయవ్యవస్థ పార్లమెంటుకు లోబడి ఉండేలా చేయటం.

# 19. రాజకీయ ధోరణుల ఆవిర్భావం 1977-2000

1. స్వాతంత్ర్యనంతర దేశంలో మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వం -------------. **(జనతాప్రభుత్వం)**
2. మొరార్జీదేశాయ్, చరణ్‌సింగ్‌ల క్రింద జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం -------. **(1977)**
3. తెలుగుదేశం పార్టీ (TDP)ని ఏర్పాటు చేసినది -------------. **(NTR)**
4. ఏ నిబంధన ప్రకారం రాష్ట్రపతి రాష్ట్రపతిపాలన విధిస్తాడు -------------. **(356 నిభంధన)**
5. తీవ్రవాద సిక్కుల బృందానికి నాయకుడు -------------. **(భింద్రేన్‌వాలా)**
6. దేశంలో టెలికాం విప్లవం తీసుకొచ్చిన ప్రధాని -------------. **(రాజీవ్‌గాంధీ)**
7. BJP నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం -------------. **(NDA (నేషనల్ డెమోక్రటాక్ అలయిన్స్))**
8. కాంగ్రెస్ నేతృత్వంలోని సంకీర్ణప్రభుత్వం -------------. **(UPA (United Progressive Allience))**
9. 1977లో పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినది -------------. **(జ్యోతిబసు)**
10. కౌలుదార్ల హక్కులు కాపాడుటకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేపట్టిన చర్య -----------. **(ఆపరేషన్‌బర్గా)**
11. గ్రామస్థాయిలో స్థానిక స్వపరిపాలన కోసం చేసిన రాజ్యాంగసవరణ -------------. **(73వ సవరణ)**
12. పట్టణ, నగరస్థాయిలో స్థానిక స్వపరిపాలన కోసం చేసిన రాజ్యంగసవరణ -----------. **(74వ సవరణ)**
13. 1990లో సోమనాథ్ నుంచి అయోధ్యవరకు "రామ జన్మభూమి రథయాత్ర" చేసినది -------. **(LK ఆద్వాని)**
14. తమిళ వేర్పాటువాద బృందం LTTE చేతిలో హత్య గావించబడిన ప్రధాని -----------. **(రాజీవ్‌గాంధీ)**
15. బాబ్రిమసీదు కూల్చివేత జరిగిన సంవత్సరం -------------. **(1992)**

<u>**1 మార్కు ప్రశ్నలు :-**</u>

**1. AIADMK ను విస్తరించుము**

All India Anna Dravida Munnetra Kazagam.

**2. అత్యవసర పరిస్థితిని ఎవరు, ఎప్పుడు ప్రకటించారు?**

ఇందిరాగాంధీ, 1975-77 మధ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించడమైనది.

**3. LTTE ని విస్తరించండి.**

లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలమ్

**4. తెలుగుదేశం పార్టీని ఎవరు, ఎప్పుడు స్థాపించారు?**

1982లో శ్రీనందమూరి తారకరామారావు తెలుగు దేశం పార్టీని స్థాపించారు.

**5. సంకీర్ణ ప్రభుత్వం అంటే ఏమిటి?**

స్పష్టమైన మెజారిటీ రానప్పుడు రెండు, అంతకన్నా ఎక్కువ రాజకీయ పార్టీలు కలసిన ఒకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం.

<u>**2 మార్కుల ప్రశ్నలు :-**</u>

**1. NTR రాజకీయాలలో ఈ దిగువ అంశాలకు ప్రాముఖ్యతను ఇచ్చారు చర్చించండి.**

1. NTR తాను నటించిన పాత్రల ద్వారా వేలాది మంది అభిమానాన్ని పొందగలిగారు.
2. "తెలుగు వారి ఆత్మగౌరవం" కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారు.

3. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని పంచి పేదవాడి ఆకలిని తీర్చారు.
4. మద్యపానం నిషేధించడం ద్వారా వేల కుటుంబాలు రోడ్డున పడకుండా రక్షించారు.
5. ఇతర ప్రాంతీయ పార్టీలతో కలిసి జాతీయ రాజకీయాలను ప్రభావితం చేశారు.

**2. అసోం, పంజాబ్ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలను పేర్కొండి.**

1. దేశంలో అస్థిర పరిస్థితులను కలిగించాయి.
2. రెండు ఉద్యమాలలోను మతపరమైన హింస జరిగింది.
3. హింసాత్మక విధానాన్ని ఈ రెండు ఉద్యమాలు ఎంచుకోవడం శోచనీయం.
4. ఈ ఉద్యమాల వలన దేశాభివృద్ధి కుంటుపడింది.

**3. రాజీవ్ గాంధీ దేశానికి ఒనగూర్చిన శాశ్వత ప్రయోజనాలు ఏమిటి?**

1. రాజీవ్ గాంధీని శాంతి దూతగా పిలవచ్చు.
2. శ్రీలంక, భారత్ మధ్య సంధాన కర్తగా వ్యవహరించారు.
3. పంచాయితీ వ్యవస్థ ద్వారా ప్రజలను పరిపాలనలో భాగస్వాములను చేశాడు.
4. టెలికాం విప్లవాన్ని ప్రారంభించాడు.
5. తద్వారా టెలిఫోన్ నెట్‌వర్క్ వేగంగా విస్తరించడానికి దోహదం చేసింది.

**4. కౌలుదార్లకు రక్షణ కల్పించడం వలన ఉత్పత్తి ఎందుకు పెరిగింది?**

1. భూమిపై హక్కులు రావడంతో వ్యవసాయ దిగుబడిపై దృష్టి నిలిపారు.
2. పేదరికం తగ్గింది.
3. అందరికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి.
4. కౌలుదారులకు ఆర్థికపరమైన స్వేచ్ఛ లభించింది.

## 20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం భారతదేశం

1. ఐక్యరాజ్యసమితి (UNO) స్థాపకదేశాలు -------------. **(54 (Old book - 51))**
2. "2వ ప్రపంచయుద్ధం వలన మనం ప్రపంచంలోకెల్లా శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించాం". చరిత్ర మొత్తంలోనే ఇంతటి శక్తివంతమైన దేశం మరొకటి లేదు"--------------. **(అమెరికా అధ్యక్షుడు హారీట్రూమన్)**
3. 2014 నాటికి UNO సభ్యదేశాల సంఖ్య -------------. **(193)**
4. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన కార్యాలయం -------------- లోగలదు. **(హేగ్‌పట్టణం)**
5. ప్రస్తుత UNO సెక్రటరీ జనరల్/ కార్యదర్శి -------------. **(బాన్‌కీమూన్)**
6. భద్రత మండలిలో శాశ్వత సభ్యదేశాలు ----------. **(అవి 5, అమెరికా, ఇంగ్లాండు, రష్యా, చైనా, ఫ్రాన్స్)**
7. భద్రత మండలిలో సభ్యదేశాలకు గల అధికారం -------------. **(వీటోఅధికారం)**
8. UNO ప్రధాన కార్యాలయం ఎచటగలదు -------------. **(న్యూయార్క్)**
9. అమెరికా నాయకత్వంలో ఏర్పడిన కూటమి -------------. **(పెట్టుబడిదారీ కూటమి)**
10. రష్యా నాయకత్వంలో ఏర్పడిన కూటమి -------------. **(కమ్యూనిస్ట్ కూటమి)**
11. అమెరికా – రష్యాల మధ్య ఏర్పడిన యుద్ధవాతావరణాన్ని ------- అంటారు. **(ప్రచ్ఛన్న యుద్ధం/Cold war)**
12. కాంగో ఏదేశపు వలస -------------. **(బెల్జియం)**
13. కాంగో స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం -------------. **(1960)**

3. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని పంచి పేదవాడి ఆకలిని తీర్చారు.
4. మద్యపానం నిషేధించడం ద్వారా వేల కుటుంబాలు రోడ్డున పడకుండా రక్షించారు.
5. ఇతర ప్రాంతీయ పార్టీలతో కలిసి జాతీయ రాజకీయాలను ప్రభావితం చేశారు.

**2. అసోం, పంజాబ్ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలను పేర్కొండి.**

1. దేశంలో అస్థిర పరిస్థితులను కలిగించాయి.
2. రెండు ఉద్యమాలలోను మతపరమైన హింస జరిగింది.
3. హింసాత్మక విధానాన్ని ఈ రెండు ఉద్యమాలు ఎంచుకోవడం శోచనీయం.
4. ఈ ఉద్యమాల వలన దేశాభివృద్ధి కుంటుపడింది.

**3. రాజీవ్ గాంధీ దేశానికి ఒనగూర్చిన శాశ్వత ప్రయోజనాలు ఏమిటి?**

1. రాజీవ్ గాంధీని శాంతి దూతగా పిలవచ్చు.
2. శ్రీలంక, భారత్ మధ్య సంధాన కర్తగా వ్యవహరించారు.
3. పంచాయితీ వ్యవస్థ ద్వారా ప్రజలను పరిపాలనలో భాగస్వాములను చేశాడు.
4. టెలికాం విప్లవాన్ని ప్రారంభించాడు.
5. తద్వారా టెలిఫోన్ నెట్‌వర్క్ వేగంగా విస్తరించడానికి దోహదం చేసింది.

**4. కౌలుదార్లకు రక్షణ కల్పించడం వలన ఉత్పత్తి ఎందుకు పెరిగింది?**

1. భూమిపై హక్కులు రావడంతో వ్యవసాయ దిగుబడిపై దృష్టి నిలిపారు.
2. పేదరికం తగ్గింది.
3. అందరికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి.
4. కౌలుదారులకు అర్థికపరమైన స్వేచ్ఛ లభించింది.

## 20. ప్రపంచ యుద్ధాల తరువాత ప్రపంచం భారతదేశం

1. ఐక్యరాజ్యసమితి (UNO) స్థాపకదేశాలు -------------. **(54 (Old book - 51))**
2. "2వ ప్రపంచయుద్ధం వలన మనం ప్రపంచంలోకెల్లా శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించాం". చరిత్ర మొత్తంలోనే ఇంతటి శక్తివంతమైన దేశం మరొకటి లేదు"-------------. **(అమెరికా అధ్యక్షుడు హారీట్రూమన్)**
3. 2014 నాటికి UNO సభ్యదేశాల సంఖ్య -------------. **(193)**
4. అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన కార్యాలయం -------------- లోగలదు. **(హేగ్‌పట్టణం)**
5. ప్రస్తుత UNO సెక్రటరీ జనరల్/ కార్యదర్శి -------------. **(బాన్‌కీమూన్)**
6. భద్రత మండలిలో శాశ్వత సభ్యదేశాలు ----------. **(అవి 5, అమెరికా, ఇంగ్లాండు, రష్యా, చైనా, ఫ్రాన్స్)**
7. భద్రత మండలిలో సభ్యదేశాలకు గల అధికారం -------------. **(వీటోఅధికారం)**
8. UNO ప్రధాన కార్యాలయం ఎచటగలదు -------------. **(న్యూయార్క్)**
9. అమెరికా నాయకత్వంలో ఏర్పడిన కూటమి -------------. **(పెట్టుబడిదారీ కూటమి)**
10. రష్యా నాయకత్వంలో ఏర్పడిన కూటమి -------------. **(కమ్యూనిస్ట్ కూటమి)**
11. అమెరికా – రష్యాల మధ్య ఏర్పడిన యుద్ధవాతావరణాన్ని ------- అంటారు. **(ప్రచ్ఛన్న యుద్ధం/Cold war)**
12. కాంగో ఏదేశపు వలస -------------. **(బెల్జియం)**
13. కాంగో స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం -------------. **(1960)**

14. లాటిన్ అమెరికాలో సామ్యవాద తరహా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసినది -------------. (ఫిడెల్ కాస్ట్రో)

15. USSR కు వ్యతిరేకంగా 1949లో USA నాయకత్వంలో ఏర్పడిన రక్షణాత్మక వ్యవస్థ -------------.

**(NATO(ఉత్తర అట్లాంటిక్ సంధివ్యవస్థ))**

16. కమ్యూనిస్ట్ దేశాలు USA కి వ్యతిరేకంగా ఏర్పాటు చేసుకొన్న ఒప్పందం -----------. **(వార్సా ఒప్పందం)**

17. అంతరిక్షంలోకి మొదటి ఉపగ్రహం స్పుట్నిక్‌ని పంపినది -------------. **(రష్యా)**

18. అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి వ్యక్తి -------------. **(యూరిగగారిన్ (రష్యా))**

19. 1969లో అమెరికా చంద్రమండలంపైకి పంపిన వ్యక్తి -------------. **(నీల్ఆర్మ్‌స్ట్రాంగ్)**

20. బాండుంగ్ సమావేశం జరిగిన సంవత్సరం -------------. **(1955)**

21. అలీనోద్యమ మొదటి శిఖరాగ్ర సమవేశం 1961లో ఎక్కడ జరిగింది -------------. **(బెల్‌గ్రేడ్)**

22. అరబ్బులకు – యూదులకు మధ్య ఏర్పడిన ఘర్షణలను ---------- అంటారు. **(పశ్చిమాసియా సంక్షోభం)**

23. యూదులు తమ వాగ్దత్త భూమిగా ------------- ను పేర్కొంటారు. **(పాలస్తీనా)**

24. ప్రపంచ వ్యాప్తంగా యున్న యూదులను ఏకం చేయుటకు యూదులు నడిపిన ఉద్యమం -------------.

**(జియానిస్ట్ ఉద్యమం)**

25. యూదుల కోసం ఏర్పడిన దేశం -------------. **(ఇజ్రాయిల్)**

26. సూయజ్ కాలువను 1956లో జాతీయం చేసినది -------------. **(నాజర్)**

27. అరబ్బులను ఏకం చేయుటకు కృషిచేసినది -------------. **(నాజర్)**

28. గోర్బచేవ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు -------------. **(గ్లాస్‌నోస్త్, పెరిస్ట్రోయికా)**

29. USSR విచ్ఛిన్నం రద్దైన సంవత్సరం -------------. **(1991)**

30. చైనా–భారత్‌లు పంచశీల ఒప్పందంపై ------------- న సంతకాలు చేశాయి. **(1954, ఏప్రిల్ 29)**

31. భారత్–చైనాల మధ్యగల సరిహద్దురేఖ -------------. **(మెక్‌మోహన్‌రేఖ)**

32. భారతదేశంలో ఆశ్రయం పొందిన టిబెట్ భౌద్ధమత గురువు -------------. **(దలైలామా)**

33. 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకం చేసినది -------------. **(లాల్‌బహదూర్‌శాస్త్రి–ఆయుబ్‌ఖాన్)**

34. ఇందిరాగాంధీ హత్యకు సంబంధించి చేపట్టిన చర్య -------------. **(ఆపరేషన్‌బ్లూస్టార్)**

35. సిమ్లా ఒప్పందం వీరి మధ్య జరిగింది -------------. **(ఇందిరాగాంధీ–జుల్ఫీకర్ ఆలీబుట్టో)**

36. కార్గిల్ యుద్ధం జరిగిన సంవత్సరం -------------. **(1999)**

37. శ్రీలంక స్వాతంత్ర్యం పొందిన సంవత్సరం -------------. **(1948)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. వీటో అధికారం అనగానేమి?**

ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అమోదించకుండా తిరస్కరించే హక్కు కలిగి ఉండటం.

**2. పంచశీల ఒప్పందం అంటే ఏమిటి?**

1954 జూన్ 28న భారతదేశం, చైనాలు కుదుర్చుకున్న శాంతియుత ఒప్పందం

**3. 'డీ కాలనైజేషన్' అంటే ఏమిటి?**

వలసపాలనలో వున్నదేశాలు స్వాతంత్ర్యం పొంది, స్వతంత్రదేశాలుగా ఎదగటం.

**4. మొదటి సారిగా చంద్రునిపై కాలుమోపిన వారు ఎవరు? ఎప్పుడు?**

నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, 1969

5. **పశ్చిమాసియా అనగానేమి?**

యూరప్ మరియు ఆసియా మధ్య ప్రాంతాన్ని పశ్చిమాసియా అంటారు.

**<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>**

1. **రెండు ప్రపంచ యుద్ధాల అనంతరము ఏర్పడిన శాంతికాముక సంస్థలు ఏవి?**
   1. నానాజాతి సమితి.
   2. ఐక్యరాజ్యసమితి (యు.ఎన్.ఒ)

2. **వలసపాలన నుంచి విముక్తి (డీకాలనైజేషన్) అంటే ఏమిటి?**
   1. అగ్రరాజ్యాల పెత్తనం నుండి వలసలు స్వాతంత్ర్యంను పొందడం.
   2. స్వాతంత్ర్యం పొందడానికి కొన్ని దేశాలు శాంతి మార్గాన్ని అనుసరించాయి.
   3. మరికొన్ని దేశాలూ హింసాత్మక విధానాన్ని అనుసరించాయి.
   4. వలసపాలన నుంచి విముక్తికి శాంతి మార్గాన్ని ఎన్నుకున్నదేశం భారతదేశం.

3. **1955లో జరిగిన బాండుంగ్ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి?**
   1. బాండుంగ్ సదస్సు ఇండోనేషియాలో జరిగింది.
   2. దీనినే మొదటి ఆసియా ఆఫ్రికా సమావేశం అంటారు.
   3. ఈ సమావేశానికి 29 దేశాలు హాజరు అయ్యాయి.
   4. అలీనోద్యమ రూపకల్పనకు ఈ సమావేశం నాంది పలికింది.
   5. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో ఉన్న అభద్రతా భావాన్ని పోగొట్టడం.
   6. ఈ సమావేశానికి నెహ్రూ, టిటో, నాజర్ వంటి వ్యక్తులు హాజరు అయ్యారు.

4. **అలీనోద్యమ సూత్రాలకు అగ్రరాజ్యాలు ఎలా స్పందించాయి?**
   1. అలీన ఉద్యమాన్ని రెండు అగ్రరాజ్యాలు అనుమానాస్పద దృష్టితోనే చూసాయి.
   2. అలీన ఉద్యమం రష్యాకు దగ్గర అవుతుందని అమెరికా ఆరోపించింది.
   3. అలీన ఉద్యమంలోని సభ్యదేశాలు అనుసరించే తీరు అగ్రరాజ్యాలలో అభద్రతా భావాన్ని పెంపొందించాయి.

5. **అలీన ఉద్యమ దేశాలను మూడవ ప్రపంచ దేశాలని ఎందుకంటారు?**
   1. వలస పాలన నుండి విముక్తి పొందిన దేశాలే మూడవ ప్రపంచ దేశాలు.
   2. మూడవ ప్రపంచ దేశాలు అలీన విధానంను అనుసరించాయి.
   3. అలీన విధానం ప్రకారం తటస్థంగా ఉంటూనే అమెరికా, రష్యాదేశాల నుంచి వారికి అవసరమైన సహాయాన్ని పొందవచ్చు.

6. **రెండు ధృవాల ప్రపంచం, ఏకధృవ ప్రపంచం అన్న పదాలను వివరించండి?**

   **రెండు ధృవాల ప్రపంచం :** రెండవ ప్రపంచ యుద్ధానంతరం అమెరికా, రష్యాలు ప్రపంచంలో అగ్రదేశాలుగా అవతరించడం.

   **ఏకధృవ ప్రపంచం :** 1991 తర్వాత USSR రద్దు కావటంతో ప్రపంచంలో అమెరికా ఒకే ఒక అగ్రరాజ్యంగా అవతరించడం.

7. **దలైలామాకు అతనిఅనుచరులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వడం సరి అయినదేనా?**
   1. దలైలామాకు ఆశ్రయం ఇవ్వడం సరిఅయినదే అని నా అభిప్రాయం.

2. దలైలామా ఒక బౌద్ధమత గురువు (సన్యాసి)
3. లౌకిక దేశమైన భారత్‌లో శరణు అన్న శత్రువుకు సైతం ఆశ్రయం అభిస్తుంది.
4. దలైలామా, అతని అనుచరుల వలస మనదేశంలో ఎటువంటి మతపరమైన ఉద్రిక్తతలు ఏర్పడలేదు.

**8. టిబెట్‌ను చైనా నియంత్రించాలని అనుకోవడం సరి అయినదేనా?**

1. భారత్–చైనాల మధ్య టిబెట్ ఒక స్వతంత్ర ప్రాంతంగా ఉండేది.
2. టిబెట్ ప్రాంతం ఒకప్పుడు చైనాలో కలిసి ఉండేది అని చైనా వాదిస్తున్నది.
3. 1950లో టిబెట్‌ను చైనాలో కలుపుకుని వారికి స్వాతంత్ర్యం లేకుండా చేసింది.
4. ఈ చర్యల తర్వాత భారత్ చైనాల మధ్య సరిహద్దు కోసం వివాదాలు చెలరేగాయి.
5. ఒక దేశం ఇంకొక దేశాన్ని నియంత్రించాలనుకుంటే శాంతియుత జీవనానికి భంగం కలుగుతుంది.
6. కావున టిబెట్‌ను చైనా నియంత్రించాలనుకోవడం సరిఅయినది కాదు.

**9. ప్రపంచంలో ఘర్షణలకు కేంద్రంగా పశ్చిమాసియా ఎందుకు మారింది?**

1. పశ్చిమాసియా ప్రాంతం ముడిచమురుకు పేరుగాంచింది.
2. ఇక్కడ గల ప్రజలలో జాతీయతా భావం చాలా ఎక్కువ.
3. చాలాకాలం వరకు పశ్చిమాసియా ప్రాంతాన్ని నియంతలు పరిపాలించారు.
4. అగ్రరాజ్యాల స్వార్థ ప్రయోజనాలవల్ల ఈ ప్రాంతం ఘర్షణల కేంద్రంగా మారింది.
5. మత ఛాందస వాదం, మానవ హక్కుల ఉల్లంఘనలు ఇక్కడ నిత్యం కనిపిస్తాయి.
6. అందువల్లనే ఈ ప్రాంతం ఘర్షణలకు కేంద్రంగా మారింది.

**10. భారతదేశం, పాకిస్తాన్‌ల అభివృద్ధికి రెండు దేశాల మధ్య శాంతి అవసరం ఏమిటి?**

1. ఇరుదేశాలు తమ జాతీయ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని యుద్ధ అవసరాల నిమిత్తం ఖర్చు చేస్తున్నాయి.
2. దేశాల మధ్య శాంతి చర్చలు జరిగితే సైనిక ఖర్చు తగ్గుతుంది.
3. తద్వారా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టే అవకాశం వస్తుంది.
4. దీనికోసం దేశాల యొక్క ధృక్పథాల మార్పు ఎంతైనా అవసరం.

**11. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య సహకారం ఆ రెండింటికి ఎందుకు ముఖ్యమైనదో వివరించండి?**

1. రెండు దేశాలు ఆర్థిక రంగంలోనూ, నదీ జలాల విషయంలోనూ సహకరించుకుంటున్నాయి.
2. ప్రకృతి వైపరీత్యాల నిర్వహణలోనూ రెండు దేశాల మధ్య సహకార ఒప్పందం ఉంది.
3. దక్షిణ ఆసియాని మయన్మార్ ద్వారా తూర్పు ఆసియాతో అనుసంధానం చెయ్యాలన్న భారతదేశ విధానంతో బంగ్లాదేశ్ ఒక భాగమైంది.

## 21. సమకాలీన సామాజిక ఉద్యమాలు

1. అమెరికాలో పౌరహక్కుల ఉద్యమం నడిపినది -------------. **(మార్టిన్‌లూథర్ కింగ్)**
2. 2వ ప్రపంచయుద్ధంలో జపాన్‌లో ఈ పట్టణాలపై 1945 ఆగస్టులో బాంబులు వేశారు -------------. **(నాగసాకి, హీరోషియా)**
3. చెర్నోబిల్ అణుకర్మాగారం ఏదేశంలో గలదు-------------. **(రష్యా)**
4. అలస్కా దగ్గర సముద్రగర్భంలో అమెరికా చేపట్టిన అణుపరీక్షలకు వ్యతిరేకంగా 1971లో వచ్చిన ఉద్యమం -------. **(గ్రీన్‌పీస్ ఉద్యమం)**
5. గ్రీన్‌పీస్ ఉద్యమ ప్రధాన కార్యాలయం ------------- లోగలదు. **(ఆమ్‌స్టర్‌డాం)**

6. సూర్యుని హానికర కిరణాలను అడ్డుకొనుపొర -------------. (ఓజోన్‌పొర)

7. బోపాల్ గ్యాస్ దుర్ఘటన జరిగిన సంవత్సరం -------------. **(1984)**

8. నర్మదలోయ ఆనకట్టకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజాఉద్యమం -------------. **(నర్మదాబచావో ఆందోళన్)**

9. 1980లో విజ్ఞానశాస్త్రం, పర్యావరణకేంద్రం (Centre for Science and Environment)ను ------------- స్థాపించినది. (అనిల్ అగర్వాల్)

10. కేరళలో పశ్చిమ కనుమలలో రెండునదులపై ఆనకట్టలు నిర్మించడానికి వ్యతిరేకంగా వచ్చిన ఉద్యమం -------. **(సైలెంట్‌వ్యాలీఉద్యమం)**

11. నర్మదాబచావో ఆందోళన్ నాయకులు -------------. **(మేథాపాట్కర్)**

12. సారావ్యతిరేకం ఉద్యమం 1992లో నెల్లూరు జిల్లా --------- గ్రామంలో ప్రారంభమైనది. **(దూబకుంట)**

13. సంపూర్ణ మద్యపాన నిషేధం చేయబడిన సంవత్సరం -------------. **(1995)**

14. 1970లలో మణిపూర్ రాష్ట్రంలో మద్యపాన నిషేధానికై నడిపిన ఉద్యమం --------. **(మైరాపైబీఉద్యమం)**

15. మైరాపైబీ అంటే -------------. **(కాగడాలు పట్టుకున్నవాళ్ళు అని అర్థం)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. గ్లాస్‌నోస్త్ అనగానేమి?**

రష్యాలో గోర్బచేవ్ అధ్యక్షుడిగా ఉన్నకాలంలో ప్రజలకు ఇవ్వబడిన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు సంబంధించిన సంస్కరణలు.

**<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>**

**1. సామాజిక ఉద్యమాలు ఉపయోగించు వివిధ వ్యూహాలను పేర్కొనండి.**

**సామాజిక ఉద్యమాలు ఉపయోగించు వివిధ వ్యూహాలు**

1. పాద యాత్రలు, సమ్మెలు, ర్యాలీలు వంటి నిరసన కార్యక్రమాలు.
2. వార్తాపత్రికలు, ఇంటర్నెట్, ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్ ద్వారా నిరసనలు.
3. రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు.
4. సభలు, సమావేశాలు, నినాదాలు, కర పత్రాల ముద్రణ.

**2. అమెరికాలోని నల్లజాతీయులు, మైరా పైబీ ఉద్యమాల మధ్య పోలికలు, తేడాలు ఏమిటి?**

**అమెరికాలోని నల్ల జాతీయులు, మైరా పైబీ ఉద్యమాల మధ్య పోలికలు:**

1. రెండు ఉద్యమాలలోనూ మహిళలు పాల్గొన్నారు.
2. రెండు ఉద్యమాలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నాయి.
3. అటు అమెరికాలో, ఇటు మన దేశంలో జరిగిన ఉద్యమాలు విజయవంతమైనాయి.

**అమెరికలోని నల్ల జాతీయులు, మైరా పైబీ ఉద్యమాల మధ్య తేడాలు:**

| **అమెరికా నల్ల జాతీయులు** | మైరా పైబీ |
|---|---|
| 1. మానవ హక్కుల కోసం జరిగింది. | 1. తాగు బోతుల అల్లర్లను ఆపడానికి జరిగింది. |
| 2. ప్రత్యేక వ్యక్తులు నాయకత్వం వహించారు | 2. ప్రజలే నాయకత్వం వహించారు. |
| 3. ఉద్యమం పూర్తిగా సమస్యను పరిష్కరించింది. | 3. సమస్యను పూర్తిగా పరిష్కరించలేక పోయింది. |

**3. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక రాజకీయ వ్యవస్థలుగా ప్రజాస్వామ్యాలే ఉన్నాయి. ఇవి ప్రజల ఆకాంక్షలకు పూర్తి న్యాయం చేశాయా?**

1. అవును ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ప్రజలు ఆకాంక్షలకు న్యాయం చేస్తాయి.
2. ఎందుకనగా అవి ప్రజలు చేత, ప్రజల కొరకు, ప్రజల వలన ఏర్పడిన ప్రభుత్వాలు కనుక అవి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తాయి.
3. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం ప్రజలచేత ఆమోదించబడిన రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్యము.
4. ప్రజాస్వామ్యంలో ప్రజలు అత్యంత జాగరూకత మరియు అప్రమత్తత కలిగి ఉంటారు. కనుక వారి ఆకాంక్షలకు న్యాయం జరుగుతుంది.
5. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వాలు నెరవేర్చని పక్షంలో ప్రజలు ఉద్యమాలు చేపడతారు.

**4. సామాజిక ఉద్యమాల మౌలిక అంశాలు ఏమిటి?**

1. న్యాయం, ప్రజాస్వామ్యం, పౌరహక్కులను కాపాడటం.
2. సంస్కృతిని కాపాడుకోవడం.
3. సామాజిక నిర్మాణం, విలువల పరిరక్షణ.
4. ప్రజల ఆరోగ్యం, ప్రాణరక్షణ.
5. సాంఘిక సమానత్వ సాధన.
6. మద్యపానము, మత్తు పదార్థాల నుండి రక్షణ పొందుట.
7. పర్యావరణ పరిరక్షణ.
8. పంట పొలాలను పరిరక్షించుకోవడం.

## 22. పౌరులు-ప్రభుత్వాలు సమాచర హక్కు చట్టం

1. సమాచార హక్కు చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించిన సంవత్సరం -------------. **(2005)**
2. ప్రజలకు ఉచితన్యాయసేవలు అందించుటకు మనదేశంలో న్యాయసేవల ప్రాధికార సంస్థసవరణ చట్టం చేయబడిన సంవత్సరం -------------. **(2002)**
3. సమాచారహక్కు ------------- రకపు హక్కు చట్టబద్ధమైన హక్కు. **(చట్టబద్ధమైన హక్కు)**
4. రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థకి అధిపతిగా ప్యాట్రన్ఇన్ చిఫ్‌గా ఎవరుంటారు -------------. **(రాష్ట్రహైకోర్టు చీఫ్ జస్టీస్)**
5. జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థకు అధిపతి ------------- జిల్లా జడ్జి. **(ఎక్స్-అఫిషియో చేర్మెన్)**
6. తాలూకాన్యాయసేవల సంఘానికి అధిపతిగా ఎక్స్ అఫిషియో ఛైర్మన్‌గా ------------- వుంటారు. **(సీనియర్ సివిల్‌జడ్జి)**

**<u>1 మార్కు ప్రశ్నలు :-</u>**

**1. పారదర్శకత అనగానేమి?**

ఒక సమాచారాన్ని ఎటువంటి దాపరికం లేకుండా వాస్తవ రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచడాన్ని పారదర్శకత అంటారు.

**2. సమాచార హక్కు చట్టంను ఏ సంవత్సరంలో రూపొందించారు?**

2005

**3. రెండు ప్రపంచ యుద్ధాల అనంతరం ఏర్పడిన శాంతికాముక సంస్థలు ఏవి?**

1. నానాజాతి సమితి 2. ఐక్యరాజ్యసమితి

**4. భారత, చైనాల మధ్యగల సరిహద్దురేఖ ఏది?**

మెక్‌మోహన్‌రేఖ

<u>2 మార్కుల ప్రశ్నలు :-</u>

**1. టీచరుకు హెడ్మాస్టర్ ఇచ్చే మౌఖిక ఆదేశం సమాచారం కాకపోవడానికి కారణం ఏమిటో చర్చించండి?**

1. సమాచారం అనేది రికార్డులు, డాక్యుమెంట్లు, మెమోలు, ఆదేశాలు వంటి రికార్డులు మరియు ఎలక్ట్రానిక్ రూపంలో ఉంటుంది.
2. హెడ్మాస్టర్ ఇచ్చేమౌఖిక ఆదేశం నమోదు చేసి భద్రపరిచే అవకాశం లేదు.
3. నమోదు చేయలేని సమాచారం సమాచార హక్కు చట్టం పరిధిలోకి రాదు.
4. కావున టీచరుకు హెడ్మాస్టర్ ఇచ్చే మౌఖిక ఆదేశం సమాచారం కాదు.

**2. సమాచార హక్కు చట్టం ప్రకారం ఏ సమాచార అధికారి అయినా సమాచారం ఇవ్వకపోతే వాళ్ళు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మీరు దీనితో ఏకీభవిస్తారా?**

1. దీనితో నేను ఏకీభవిస్తాను.
2. ఎందుకంటే జరిమానా విధించడం వలన అధికారులలో జవాబు దారీతనం పెరుగుతుంది. అవినీతి తగ్గే అవకాశం ఉంటుంది.
3. పరిపాలనలో పారదర్శకత పెరిగి ప్రజలకు మేలు జరుగుతుంది.
4. జరిమానా భయం వలన అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తారు.

**3. కోర్టు ఫీజులు, ఇతర ఖర్చులు భరించలేని పేద ప్రజలకు మన దేశంలో ఉచిత న్యాయసేవలకు ఎటువంటి అవకాశాలు ఉన్నాయి?**

1. పేద ప్రజలకు సత్వరమే న్యాయ సహాయం చేయడానికి లోక్‌అదాలత్‌ల సహాయంతో న్యాయసేవ ప్రాధికారసంస్థలు పని చేస్తున్నాయి.

4. ఉచిత న్యాయసేవల ద్వారా ఎటువంటి కేసులు, తగాదాలను పరిష్కరించవచ్చు?

1. వివాహ పరంగా వచ్చే విభేదాలు, భరణం చెల్లింపుకు సంబంధించినవి, భర్త, అత్తవారింటి వేదింపులు, గృహహింస కేసులు, సివిల్, భూవివాదాలు.
2. చట్టపరంగా రాజీకి అర్హమైన అన్ని రకాల క్రిమినల్ కేసులు పరిష్కరించవచ్చు.

**4. లోక్ అదాలత్ ను మీరు సమర్థిస్తారా?**

1. ఇవి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండటమే కాక పేద ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజల అభిమానాన్ని పొందాయి.
2. అందువలన నేను వీటిని సమర్థిస్తాను.

**5. న్యాయసేవా ప్రాధికార సంస్థ ఉద్దేశాలు ఏమిటి?**

1. సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత, సమర్థ న్యాయసేవలను అందించటానికి న్యాయసేవ ప్రాధికారసంస్థ చట్టాన్ని చేయడం.
2. ఆర్థిక, లేక ఏ ఇతర కారణాల వల్లనైనా ఏ పౌరునికీ న్యాయం అందని పరిస్థితి లేకుండా చూడటం.

3. సమాన అవకాశాల ప్రాతిపదికన న్యాయాన్ని అందించేలా న్యాయవ్యవస్థ పనిచేసేలా చూడటానికి లోక్‌అదాలత్‌లను ఏర్పాటు చేయడం.
4. కోర్టుల బయట సమర్థ, ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధాన రూపకల్పన.

**6. సమాచారం అని దేనిని అంటారు? ఇది ప్రభుత్వ శాఖలలో ఎలా ఉత్పన్నం అవుతుంది? పై అధికారి, కింది అధికారి మధ్య జరిగే మౌఖిక సంభాషణ సమాచారం అవుతుందా?**

1. సమాచారం అనేది రికార్డులు, డాక్యుమెంట్లు, మెమోలు, ఈ-మెయిల్స్, పత్రికా ప్రకటనలు, ఆదేశాలు, లాగ్ పుస్తకాలు మొదలగు మెటీరియల్ రూపంలోనూ, ఎలక్ట్రానిక్ ప్రింట్ రూపంలోనూ ఉంటాయి.
2. ప్రతీ ప్రభుత్వ శాఖ తమ యొక్క కార్య కాలాపాలను రికార్డుల రూపంలో నిక్షిప్తం చేస్తుంది.
3. రికార్డు రూపంలో నిక్షిప్తం చేయడానికి అవకాశం లేని మౌఖిక సంభాషణ సమాచారం అనబడదు.
4. మౌఖిక ఆదేశాలు సమాచార హక్కు చట్టం యొక్క పరిధిలోకి రావు. వీటిని న్యాయస్థానాలలో సవాలు చేసే అవకాశం ఉండదు.

**7. లోక్‌అదాలత్ ఉద్దేశ్యం ఏమిటి?**

1. ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందించడం.
2. పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడం.
3. వృధాఖర్చులను తగ్గించడం.
4. కేసులను రాజీ మర్గాల ద్వారా పరిష్కరించడం.

## విస్తరించి వ్రాయు పదాలు
## Expanded forms

| | | |
|---|---|---|
| 1. | UNO | – ఐక్యరాజ్యసమితి (United Nations Organization) |
| 2. | ILO | – అంతర్జాతీయ కార్మిక సంస్థ (International Labour organization) |
| 3. | WHO | – ప్రపంచ ఆరోగ్యసంస్థ (World Health Organization) |
| 4. | USSR | – రష్యా మరియు ఉమ్మడి స్వతంత్రరాజ్యాలు (Union of Soviet Socialist Republic) |
| 5. | UNICEF | – బాలల అత్యవసర నిధి (United Nations International children's Emergency Fund) |
| 6. | UNESCO | – విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (United Nations Educational Scientific Cultural Organization) |
| 7. | CCP | – చైనా కమ్యూనిస్ట్‌పార్టీ (Chinese Communist Party) |
| 8. | NLF | – జాతీయ విముక్తి సమాఖ్య (National Liberation Front) |
| 9. | NNDP | – నైజీరియా జాతీయ ప్రాజాస్వామిక పార్టీ (Nigerian National Democratic Party) |
| 10. | NWFP | – North west Forntier Province |
| 11. | RSS | – రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘం |
| 12. | IAS | – భారత పరిపాలన సేవ (Indian Administrative Service) |
| 13. | IPS | – భారత పోలీస్ సేవ (Indian Police Service) |

14. BLD – భారతీయ లోక్‌దళ్ (UP)

15. CPI (M) – భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ (Communist Party of India (Marxist)

16. DMK – ద్రవిడ మున్నేట్ర ఖజగం

17. SAD – శిరోమణి అకాలీదళ్ (Shiromani Akali Dal)

18. AASU _ అఖిల అసోం విద్యార్థి సంఘం (All Assom Students Union)

19. AGP _ అసోం గణపరిషత్ (Assam Gana Parishad)

20. NDA _ (National Democratic Alliance)

21. UPA _ (United Progressive Alliance)

22. NATO _ ఉత్తర అట్లాంటిక్ సంధివ్యవస్థ (North Atlantic Treaty Organization)

23. SEATO _ (South East Asian Treaty Organization)

24. CENTO _ (Central Treaty Organization)

25. PLO _ పాలస్తీనా విముక్తి సంఘం (Palestine Liberation Organization)

26. POK _ పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (Pakistan Occupied Kashmir)

27. SALT _ వ్యూహాత్మక ఆయుధాల పరిమితి చర్చలు (Strategic Arms Limitation Talks)

28. START _ వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం (Strategic Arms Reduction Treaty)

29. KSSP _ కేరళశాస్త్ర సాహిత్య పరిషత్

30. AFSPA _ (Armed Forces Special Powers Act)


31. PWD _ ప్రజాపనులశాఖ (Public Works Department)

32. SPIC _ (State Public Information Commission)

33. CPIC _ (Central Public Information Commission)

34. PIO _ ప్రజాసమాచార అధికారి (Public Information Officer)

35. NALSA _ జాతీయన్యాయసేవల ప్రాధికార సంస్థ (National Legal Service Authority)




# FOR MORE SOCIAL STUDIES

**PPTs, Videos, Previous Question Papers, Model papers, Lesson Plans, Teaching Notes, Materials, Maps......etc., in Telugu and English Mediums of APSCERT syllabus.**

**Visit**



**K. SURESH**

**http://sureshsrikalahasti.weebly.com/**
**gurudeva.com - new**
**http://mana social.weebly.com**
**https://www.youtube.com/user/1973shekar**
**https://www.youtube.com/user/kunaatisuresh**